# బీఎల్ఆర్‌కు సంపూర్ణ మద్దతు..





ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి చిలుకానగర్ మాల సంక్షేమ సంఘం ప్రతినిధులు శనివారం సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డిని కలిసి, శాలువాతో సత్కరించారు. అనంతరం బండారి మాట్లాడుతూ.. అన్నివర్గాల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి తనవంతు చేయూతనందిస్తానన్నారు. ప్రజల కోసం పనిచేస్తూ, ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొండ్ర రాములు, రాంనర్సయ్య, పొడిశెట్టి కృష్ణ, అంజన్, కొంగర రామచందర్, వడ్డేపల్లి వెంకటేశ్, బాబురావు, సుందర్, మాస బలరాం, రామకృష్ణ, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

*– ఉప్పల్, సెప్టెంబర్ 30*

ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డిని శనివారం ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా ఎంప్లాయీస్ ప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు.. తమ మద్దతు పూర్తిగా ఉంటుందని, గెలుపుకోసం కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పల్లె రాజ్‌కుమార్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి జి. రమేశ్‌గౌడ్, గ్రూప్స్ గెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ సర్వే ఆఫ్ ప్రతినిధులు పవన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

*– రామంతాపూర్, సెప్టెంబర్ 30*

## ఉప్పల్ సమగ్రాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే



మార్కండేయనగర్‌లో పాదయాత్ర నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, నాయకులు

చర్లపల్లి, సెప్టెంబర్ 30 : ఉప్పల్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. శనివారం ఏఎస్‌రావునగర్ డివిజన్‌లోని మార్కండేయనగర్, పద్మశాలి భవన్, ఎస్ఎస్ విల్లాస్, తదితర ప్రాంతాల్లో సర్కిల్ ఇంజినిరింగ్ ఏఈ కీర్తి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన పాదయాత్ర నిర్వహించి ..సమస్యలను అడిగి తెలు సుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లో వర్షంనీరు నిలు వకుండా చర్యలు తీసుకుంటున్నామని, ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లో ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులకు ఆదేశా లు జారీ చేశారు. నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామ ని, సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెం టనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనుము ల నర్సింహారెడ్డి, గరిక సుధాకర్, లేతాకుల రఘుపతిరెడ్డి, రవీందర్‌రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, ఎంపీ.దాస్, సారా అనిల్‌కుమార్, నందికంటి శివ, పరమేశ్, నవీన్‌రెడ్డి, జంగారెడ్డి, నాగిరెడ్డి, కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పాటించాలి



మల్కాజిగిరి –మేడ్చల్ జిల్లా కోర్టు సముదాయంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బందితో కలిసి స్వచ్ఛత కార్యక్రమంలో న్యాయమూఊర్తులు మధుసూదన్‌రావు, కిరణ్‌కుమార్

చర్లపల్లి, సెప్టెంబర్ 30 : మల్కాజిగిరి కోర్టు సముదాయంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పాటించాలని జిల్లా న్యాయమూర్తులు మధుసూదన్‌రావు, కిరణ్‌కుమార్‌లు పేర్కొన్నారు. శనివారం కుషాయిగూడలోని మల్కాజిగిరి –మేడ్చల్ జిల్లా కోర్టు సముదాయంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బందితో కలిసి వారు స్వచ్ఛత కార్యక్రమాన్ని చేపట్టి.. కోర్టు పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కోర్టు పరిసరాల్లో న్యాయమూర్తులు, న్యాయవాదులు గ్రూప్‌లుగా ఏర్పడి స్వచ్ఛత కార్యక్రమాన్ని చేపట్టడం హర్షణీయమని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పాటించే విధంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు విక్రమ్, జీవీ మహేశ్‌నాథ్, దేవి మానస, చిరఘ్ మెహతాతో పాటు కోర్టు సూపరింటెండ్‌ంట్స్, న్యాయవాదులు, కోర్టు సిద్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఇన్సూరెన్స్, ఓటర్ ఐడీ శిబిరం..

కాప్రా, సెప్టెంబర్ 30: కాప్రాడివిజన్, సాకేత్ మెయిన్‌రోడ్డులో ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉచిత ఇన్సూరెన్స్ ఆయుష్మాన్‌భారత్ (రూ.5లక్షలు) దరఖాస్తు , ఓటరు ఐడీ శిబిరాన్ని శనివారం నిర్వహించారు. కాప్రా, సాకేత్ పరిసర కాలనీలకు చెందిన ప్రజలు ఈ శిబిరంలో పాల్గొని ఆయుష్మాన్ భారత్ ఇన్సూరెన్స్, ఓటరు ఐడీల కోసం దరఖాస్తు చేసుకున్నారు. నాయకులు మాట్లాడుతూ.. ఆయుష్మాన్‌భారత్ ఇన్సూరెన్స్‌తో ఉచితంగా రూ.5లక్షల మేర ఆరోగ్యబీమా సౌకర్యం కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో బైరి నవీన్‌గౌడ్, రవీందర్‌రావు, వంశరాజ్ మల్లేష్, వస్త్రాల వెంకటేశ్, శ్రీకాంత్, కళ్యాణ్‌కుమార్, సురేష్, చోటా గౌస్ పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ధ్యేయం

- ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి
- హబ్సిగూడ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



హబ్సిగూడ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

ఉప్పల్, సెప్టెంబర్ 30 : అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ధ్వేయంగా పనిచేస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. హబ్సిగూడ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో రూ.66 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..కాలనీల్లో సమస్యలు లేకుండా సీవరేజ్‌లైన్లు, పైపులైన్ల ఆధునీకరణ, తదితర పనులు చేపడుతున్నామని చెప్పారు. సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కాలనీల్లో మౌలిక వసతుల కల్పనతోపాటు, ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరిస్తున్నామని తెలిపారు. కాలనీవాసులు తమ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి నిధులు సమకూర్చేవిధంగా తగిన చర్యలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, నేతలు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గరిక సుధాకర్, లేతాకుల రఘుపతిరెడ్డి, సంతోష్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మేడి పాపయ్య, వేముల మార య్య, నందికంటి శివ, కొంగల శ్రీధర్, నర్సింహా, పరమేశ్, మహబూబీ , తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న పల్లె రాజ్‌కుమార్‌గౌడ్

ఉప్పల్, సెప్టెంబర్ 30 : ఉప్పల్ అంబేద్కర్‌నగర్ గిరిజనబస్తీకి చెందిన బానోత్ సాయిలు అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి శనివారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బండారి ఆదేశాల మేరకు బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్టు ద్వారా మాజీ కౌన్సిలర్ పల్లె రాజ్‌కుమార్‌గౌడ్ మృతుడి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

## పూజలు.. అన్నదానం



కాప్రా డివిజన్, శ్రీనగర్ కాలనీ గజముఖ గణపతి సన్నిధానం వినాయక మండపం వద్ద ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి శనివారం పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో కాప్రా తాసీల్దార్ ఎస్ఏ మతీన్, మాజీ కార్పొరేటర్ కొత్తరామారావు, ఉప్పల్ బీఆర్ఎస్ మైనారిటీ విభాగం అధ్యక్షుడు బద్రుద్దీన్, వడ్లకొండ కృష్ణగౌడ్, కాలనీ ప్రతినిధులు, స్థానికులతో కలిసి ఆయన పాల్గొన్నారు.

*– కాప్రా, సెప్టెంబర్ 30*

## నేడు విద్యుత్ మరమ్మతులు

ఉప్పల్, సెప్టెంబర్ 30 : విద్యుత్ మరమ్మతుల కారణంగా ఉప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఉప్పల్ భగాయత్ ఏఈ కిరణ్‌కుమార్ తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ శాంతినగర్, 11 కేవీ మార్కెట్ ఫీడర్‌ల పరిధిలో ఉదయం 8 నుంచి 12 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు. ఈ ఫీడర్ల పరిధిలోని శాంతినగర్, విజయపురికాలనీ, ర్యాంకర్స్ స్కూల్ లేన్, బాలాజీనర్సింగ్ హోం లేన్, శాంతినగర్ దర్బార్‌లేన్, గాంధీ విగ్రహం నుంచి బస్టాండ్ వరకు ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయానికి వినియోగదారులు సహకరించాలన్నారు.

## హెచ్ఎండీఏ కమిషనర్‌కు కృతజ్ఞతలు

రామంతాపూర్, సెప్టెంబర్ 30 : ఉప్పల్ సూర్యనగర్ కాలనీనుంచి ఉప్పల్ భగాయత్ లేవుట్ వరకు లింక్ రోడ్డు సౌకర్యం కల్పించిన హెచ్ఎండీఏ కమిషనర్‌కు ఉప్పల్ భగాయత్ అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్‌రెడ్డి , పలువురు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ .. ఉప్పల్ భగాయత్‌లో నివసిస్తున్నవారు ఉప్పల్‌లో ఏ ఆఫీస్‌కు వెళ్లాలన్నా చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయాన్ని ఇటీవల కమిషనర్ దృష్టికి తెచ్చామన్నారు. వెంటనే స్పందించి సూర్యనగర్ నుంచి భగాయత్‌లోకి లింక్ రోడ్డు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు భగాయత్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎరుకల సంఘం ఆధ్వర్యంలో జెండావిష్కరణ

మల్లాపూర్, సెప్టెంబర్ 30 : ఎరుకుల కులాన్ని షెడ్యూల్ ట్రైబల్ జాబితాలో చేర్చిన సెప్టెంబర్ 30ని పురస్కరించుకొని శనివారం కైలాసగిరి ఎరుకల సంఘం సభ్యులు జెండా ఆవిష్కరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ ప్రభుదాస్ హాజరై సంఘం సభ్యులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంపల్లి నర్సింహా, పోలెపాక అంజయ్య, నాయకులు నవీన్‌గౌడ్, మల్లేశ్, నవీన్, రాములు, భాస్కర్, ఎల్లయ్య, సమ్మయ్య, లక్ష్మి, దుర్గావేణి, మహేశ్వరి, యాదమ్మ, నరేశ్, సహదేవ్, చింటు పాల్గొన్నారు.

## నేడు ఉచితంగా మొక్కలు, పక్షిగూళ్ల పంపిణీ

కాప్రా, సెప్టెంబర్ 30: కాప్రాడివిజన్, ఈశ్వరిపురి కాలనీ హైటెన్షన్‌రోడ్డులో గణేశ్ మార్బుల్స్ వెనక ఉన్న మున్సిపల్ పార్కు ఆవరణలో ప్రముఖ పర్యావరణవేత్త నంబూరి కృష్ణంరాజు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి ఉచితంగా మొక్కలు, పక్షిగూళ్ల పంపిణీ కార్యక్రమం ఉంటుంది. వివరాలకు ఫోన్: 9989183004 లో సంప్రదించవచ్చు.